జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 29 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :49 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## ముఖ్య నేతలకు రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకున్న

# కర్నాల శైలజ

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కర్నాల శైలజ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధుయాష్కీ గౌడ్ గారికి రాఖీలు కట్టి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆశీర్వాదాలను తీసుకున్న కర్నాల శైలజ గారు మాట్లాడుతూ---అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ప్రేమానురాగాలకు, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, భద్రత, సాధికారతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుకున్నారు.





# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం




పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు

రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా

---రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘంలో నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**కొంపల్లి, ఆగస్టు 28 ప్రజా జ్యోతి:-** రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సిఎంసి కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య, డి ఈ కొంపల్లి జిహెచ్ఎంసి విరాట్, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సీఐ విజయ్ వర్ధన్, ఎస్సై రాజు పాటు సంబంధిత అధికారులు కొంపల్లి చెరువు, దూలపల్లి చెరువులను సందర్శించారు.

# బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

## కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్ :** అవినీతిని ఎండగట్టాలి పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపువారం రోజుల ప్రత్యేక నిరసన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్,ఒకటవ తేదీన తెలంగాణ భవన్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్‌తో ప్రజల్లోకి బీఆర్ఎస్. రెండవ తేదీ నుంచి వరుసగా కార్యక్రమాలు.. సెప్టెంబర్ 2ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు420 హామీల మోసాన్ని గుర్తుచేస్తూ భారీ ప్లెక్సీల ప్రదర్శనప్రజలకు బాకీ ఉన్న హామీలతో ఇంటింటికీ బాకీ కార్డుల పంపిణీ:సెప్టెంబర్ 3వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు

# బండమాదారంలో మట్టి మాఫియా హల్‌చల్..

**మేడ్చల్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ రెవెన్యూ పరిధి ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని బండ మాదారంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సర్వే నంబర్ 248లో రాత్రి పగలు అనే తేడా లేకుండా భారీ హిటాచీలతో మట్టి తవ్వి తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. జక్కుల కుమార్, దాదీ సత్యనారాయణ, గణేశ్, బాలేష్, మహిపాల్ తదితరులు మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది. ప్రభుత్వ భూముల నుంచి అనుమతులు లేకుండా మట్టి లేదా ఇతర మైనర్ మినరల్స్ తవ్వి తరలిస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు భూస్వరూపం మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి రాత్రివేళల్లో కూడా తవ్వకాలు, వాహనాల రాకపోకలు జరుగుతున్నాయంటున్నా రెవెన్యూ, గనులు--భూగర్భశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.





# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం

పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు

రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా

---రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘంలో నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**కొంపల్లి, ఆగస్టు 28 ప్రజా జ్యోతి:-** రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సిఎంసి కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య, డి ఈ కొంపల్లి జిహెచ్ఎంసి విరాట్, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సీఐ విజయ్ వర్ధన్, ఎస్సై రాజు పాటు సంబంధిత అధికారులు కొంపల్లి చెరువు, దూలపల్లి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్‌ల ఏర్పాటు, బ్యారికేడింగ్, లైటింగ్, విద్యుత్ సౌకర్యాలు, రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ బందోబస్తు, అత్యవసర సేవలు, భక్తులు మరియు ప్రజల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్రంగా సమీక్షించారు.నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో



ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి , పోలీస్ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేలా సహకరించాలని అధికారులు కోరారు.

# పోలీస్ అన్నకు రాఖీ కట్టిన చిన్నారి అక్షిత!

రక్షణకు ప్రతీకగా రాఖీ.. ఆత్మీయతతో పోలీస్‌స్టేషన్‌కు చేరిన చిన్నారి

ఇన్‌స్పెక్టర్ శంకరయ్య కు రాఖీ కట్టి స్వీట్ తినిపించిన అక్షిత

సోదరభావం, ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక: ఇన్‌స్పెక్టర్ శంకరయ్య

**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఓ చిన్నారి పోలీస్ అధికారులను సోదరులుగా భావించి రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకుంది. హయత్‌నగర్‌లో నివసిస్తూ ఏడో తరగతి చదువుతున్న దార్ల అక్షిత తన సోదరుడు హర్షవర్ధన్‌తో కలిసి శుక్రవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శంకరయ్యను కలిసి ఆయనకు రాఖీ కట్టి, స్వీట్ తినిపించింది. అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకుంది.

**పోలీసులపై చిన్నారి ఆప్యాయత**

రాఖీ కట్టేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన చిన్నారి అక్షితను ఇన్‌స్పెక్టర్ శంకరయ్య ఆప్యాయంగా పలకరించారు. రాఖీ కట్టిన అనంతరం చిన్నారిని ఆశీర్వదించి అభినందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ నరసింహకు కూడా అక్షిత రాఖీ కట్టి స్వీట్ తినిపించింది. చిన్నారి చూపిన ఆత్మీయతతో పోలీస్ అధికారులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

**సోదరభావానికి ప్రతీక రాఖీ పౌర్ణమి**

రాఖీ పౌర్ణమి సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఇన్‌స్పెక్టర్ శంకరయ్య అన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని.. ఆప్యాయత, బాధ్యత, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల ప్రేమాభిమానాలు, మానవతా దృక్పథంతో మెలగడమే పండుగల అసలు ఉద్దేశమన్నారు.చిన్నారులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అక్షిత వంటి చిన్నారుల్లో ఉన్న ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అక్షిత, హర్షవర్ధన్‌లకు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

**పోలీస్‌స్టేషన్‌లో పండుగ సందడి**




రాఖీ పండుగ సందర్భంగా చిన్నారి అక్షిత పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అధికారులకు రాఖీ కట్టడంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది. సోదరభావాన్ని చాటే రాఖీ పౌర్ణమి వేడుకలను చిన్నారులు ఆనందంగా జరుపుకోవడం పలువురిని ఆకట్టుకుంది.

# రాఖీ బంధంతో సోదరభావం

చేవెళ్లలో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రత్నం

**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కె.ఎస్. రత్నం ప్రత్యేకంగా వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి కార్యక్రమానికి హాజరైన రత్నానికి సోదరీమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, అతెల్లి విట్టల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్ట్28,ప్రజాజ్యోతి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్1,2,3 గాంధీ నగర్ కుషాయిగూడ లో నిర్వహించిన శ్రీ దుర్గమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి, శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని కోరారు.దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు స్థానిక ప్రజలు, భక్తులుబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి రాఖీ కట్టిన కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

ముఖ్యమంత్రి ఆశీస్సులు పొందిన బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్.



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్ష్మి, వంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు బీసీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తారని కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ అన్నారు.

# రక్షాబంధన్ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు



**ఉప్పల్,ఆగస్టు28,ప్రజాజ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో రాఖీ కట్టిన మహిళ సోదరీమణులు అన్నా--చెల్లెళ్ల ఆత్మీయతకు, అక్కా--తమ్ముళ్ల ప్రేమాను రాగాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన రక్షాబంధన్(రాఖీ పౌర్ణమి)పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రక్షాబంధన్ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే పవిత్రమైన రోజని, సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనురాగం, నమ్మకానికి రాఖీ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి సోదరి ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలని, ప్రతి సోదరుడి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలతో నిండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా రక్షాబంధన్ పర్వదినాన్ని జరుపుకోవాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# యెన్కెపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్గని సత్యనారాయణ గుండెపోటుతో ఇటీవల మృతి

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్ భరత్

## సత్యనారాయణ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భీమ్ భరత్ హామీ



**మొయినాబాద్: ఆగస్టు 28( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్గని సత్యనారాయణ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా సేవలందిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండేవారని తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు 19వ తేదీ బుధవారం ఉదయం సత్యనారాయణ రోజువారీగా పొలం వద్దకు వెళ్లి వాకింగ్ చేసి ఇంటికి తిరిగి వచ్చారు. అనంతరం ఇంట్లో కూర్చున్న సమయంలో అకస్మాత్తుగా గుండె వద్ద నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే ఆసుపత్రికి తీసుకెళు_న్న మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సత్యనారాయణ మృతి విషయం తెలుసుకున్న చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్ శుక్రవారం ఉదయం యెన్కెపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మృతికి సంతాపం వ్యక్తం చేసిన భీమ్ భరత్, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీకి సత్యనారాయణ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ అధ్యక్షులు మాణయ్య, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్, అల్లం వెంకటేష్ గౌడ్, అశోక్ రెడ్డి, కంటెస్టెంట్ కౌన్సిలర్ మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల సాధనకు మరో సమరశంఖం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** వికలాంగుల హక్కుల పోరాట సమితి 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్‌లో శుక్రవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందే రాంబాబు మాట్లాడుతూ.. 2007 ఆగస్టు 28న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించిందన్నారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగులకు కేవలం రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్‌ను రూ.1,500కు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో వికలాంగులకు పెన్షన్ పెరగడానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన ఉద్యమాలే ప్రధాన కారణమన్నారు. తెలంగాణలో ప్రస్తుతం వికలాంగులకు రూ.4,016, వృద్ధులు, వితంతువులకు రూ.2,016 పెన్షన్ అందుతోందని, ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్ అందుతోందని పేర్కొన్నారు. పూర్తి వైకల్యం కలిగిన వారికి ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,500 అదనపు పెన్షన్ అందుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తెలంగాణలో 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని అమలు చేయకుండా గత మూడేళ్లుగా వికలాంగులను మోసం చేస్తోందని అందే రాంబాబు విమర్శించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. పూర్తి వైకల్యం కలిగిన వారికి నెలకు రూ.15,000 పెన్షన్ అందించే వరకు వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వికలాంగ పురుషులకు కూడా ఉచిత ప్రజా రవాణా సౌకర్యం కల్పించాలని, తెలంగాణలో వేలాదిగా ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగ విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచి, వారి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు భారత్ మాదిగ, వీహెచ్‌పీఎస్ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చిత్తలూరి వేణు, ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి సతీష్ మాదిగ, వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు కొమరయ్య నాయక్ పాల్గొన్నారు. వికలాంగుల సంఘాల నాయకులు పాండు యాదవ్, సైదులు యాదవ్, రామచంద్రయ్యతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల నాగరాజు, మంద దేవా, బలరాం, మంద రాములు, కొమ్ము లింగన్న, మీసాల అర్జున్, బత్తుల కృష్ణ, సూరారపు హుస్సేన్, పాల్వాయి రమేష్, మంద గణేష్ తదితరులు పాల్గొన్నారు. వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఉద్యోగం కోసం చూడకు.. నలుగురికి ఉపాధి చూపించు!

## ఎమ్మెల్యే కాలే యాదయ్య

## ఎస్ఎల్ జే సెలబ్రేషన్స్ మినీ ప్రైవేట్ థియేటర్ ప్రారంభం



**చేవెళ్ల, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా తమలోని ప్రతిభను గుర్తించి స్వయం ఉపాధి, వ్యాపార రంగాల వైపు యువత అడుగులు వేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదని, ఉద్యోగం రాలేదని నిరుత్సాహపడకుండా తామే అవకాశాలను సృష్టించుకుని మరో నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎల్ జే సెలబ్రేషన్స్ మినీ ప్రైవేట్ థియేటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై థియేటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనా శక్తి పుష్కలంగా ఉన్నాయని, వాటిని సరైన దిశలో వినియోగించుకుంటే వ్యాపార రంగంలో గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. చిన్న ఆలోచనతో ప్రారంభించిన వ్యాపారం భవిష్యత్తులో పెద్ద సంస్థగా ఎదగవచ్చని పేర్కొన్నారు. అవకాశాల కోసం ఎదురుచూడటం కంటే అవకాశాలను సృష్టించుకునే దిశగా యువత ముందుకు సాగాలని, కష్టపడి పనిచేస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్ఎల్ జే సెలబ్రేషన్స్ మినీ ప్రైవేట్ థియేటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి, కృష్ణా నాయక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహ కల్పలో ఘనంగా రాఖీ పండుగ

**అల్వాల్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గం యాప్రాల్ డివిజన్ కౌకూర్‌లోని రాజీవ్ గృహ కల్ప కాలనీలో రాఖీ పండుగ వేడుకలు శుక్రవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన అక్కచెల్లెళ్లు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని తూడిమెళ్ల మల్లికార్జున్‌కు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. “రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. అది జన్మజన్మల బంధానికి ప్రతీక. రాజీవ్ గృహ కల్ప కాలనీతో నాకు ఉన్న అనుబంధం ఈ రోజుది కాదు.. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ నా కుటుంబ సభ్యులే. కష్టసుఖాల్లో గత ఎన్నో ఏళ్లుగా మీరంతా నాకు అండగా నిలిచారు. ఈ రాఖీతో మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని, ప్రేమను ఎప్పటికీ మరువను. మీ రక్షణ, మీ కాలనీ అభివృద్ధి బాధ్యతను నా బాధ్యతగా భావిస్తాను. మీ సోదరుడిగా, మీ బిడ్డగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నాను” అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం అక్కచెల్లెళ్లు మాట్లాడుతూ.. మల్లికార్జున్ తమకు కేవలం నాయకుడు మాత్రమే కాదని, తమ కుటుంబ సభ్యుడిలా ఉంటారని తెలిపారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అన్నలా అండగా నిలుస్తూ ఆదుకుంటారని అన్నారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాఖీ పండుగ వేడుకలను విజయవంతం చేశారు.



# రక్షాబంధన్ వేడుకల్లో మాజీ మేయర్ అజయ్ యాదవ్



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తన సోదరుడితో కలిసి సోదరి డా. సరిత యాదవ్ చేత రాఖీ కట్టించుకున్నారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొంటూ, ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ కార్పొరేటర్ వెరిపోతుల ప్రభుదాస్ కు రాఖీ పండుగ శుభాకాంక్షలు,



**ఉప్పల్,ఆగస్ట్28,ప్రజాజ్యోతి:** రాఖీ పండుగ సందర్భంగా హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ కు బీఆర్ఎస్ మహిళా నాయకులు రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ప్రభుదాస్ కు రాఖీ కట్టి తమ ఆప్యాయతనుచాటుకున్నామని తెలిపారు. ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు భాగ్యమ్మ,జ్యోతి,భారతీ, రత్నమాల,లక్ష్మీ,పద్మ,భూలక్ష్మీ శేఖర్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ బంధంతో చాటుకున్న హిందూ-ముస్లిం సోదరభావం

## మతాలు వేరైన మనసులు ఒక్కటే అని నిరూపించిన రాఖీ పండుగ



**ఉప్పల్,ఆగస్ట్28,ప్రజాజ్యోతి:** రాఖీ పండుగ సందర్భంగా రామంతపూర్ డివిజన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ కు కాంగ్రెస్ మహిళా నాయకులు గాయత్రి గౌడ్, వరలక్ష్మి రాఖీ కట్టి ఆత్మీయంగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జరిగిన రాఖీ వేడుకలు హిందూ-ముస్లిం ఐక్యతకు, సోదరభావానికి, పరస్పర గౌరవానికి అద్దం పట్టాయి.రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు,ప్రేమ,నమ్మకం ఆప్యాయత,రక్షణకు ప్రతీక అని ఈ సందర్భంగా చాటి చెప్పారు.మతం వేరు కావచ్చు ఆచారాలు వేరు కావచ్చు, కానీ మన మధ్య ఉన్న మానవత్వం ప్రేమ,సోదరభావం మాత్రం ఒక్కటే!రామంతపూర్ గడ్డ పై హిందూ-ముస్లిం సోదరులు, అక్కాచెల్లెళ్లు కలిసి మెలిసి పండుగలు జరుపుకుంటూ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తు న్నారని మహిళా నాయకులు తెలిపారుమహమ్మద్ రఫీక్ ప్రజలందరినీ సమానంగా గౌరవిస్తూ,మత సామరస్యం, సామాజిక ఐక్యత, సోదర భావం మరింత బలపడేలా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు

# శంషాబాద్ లో ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల




**రాజేంద్రనగర్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 6.7.8 తేదీలలో కరీంనగర్ పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఏఐటియుసి మహాసభల వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమం శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భవన నిర్మాణ అదర్ కన్స్ట్రక్షన్ సంగం రాష్ట్ర నాయకులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ కరీంనగర్లో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభలకు శంషాబాద్ మండల కేంద్రం నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గిలక రాజు, మండల అధ్యక్షులు శ్రీను, భావన నిర్మాణ ఆధర్ కన్స్ట్రక్షన్ సంగం మండల అధ్యక్షుడు ఎద్దుల శ్రీను, మండల ఉపాధ్యక్షులు దండు రవి,తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రాఖీలు కట్టిన మహిళలు సోదరీమణులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** షాపూర్ నగర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాటు వారి సోదరుడు మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో షాపూర్ నగర్‌లోని వారి నివాసానికి విచ్చేసి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మరియు వారి సోదరుడు శ్రీనివాస్ గౌడ్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాఖీలు కట్టడం పట్ల కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. మహిళల అభిమానం, ఆప్యాయత తనకు ఎప్పటికీ ప్రత్యేకమని ఆయన పేర్కొన్నారు.అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ పండుగ సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు,సమాజంలో మహిళలకు ప్రతి ఒక్కరు మర్యాదలు ఇవ్వాలని, సమాజంలో మహిళల పాత్ర కీలకమన్నారు, ప్రతి ఒక్కరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పద్మ , లావణ్య, శ్యామల, సంగీత, అనిత, లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## హాకీ ఇండియా జాతీయ పోటీలకు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ బత్తిని సురేష్ ను ఆహ్వానం



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** 6 వ హాకీ ఇండియా సీనియర్ మెన్ జాతీయ పోటీలకు ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ ఇన్ కం టాక్స్ బత్తిని సురేశ్ కి ఆహ్వానం పలికిన తెలంగాణ హాకీ......గచ్చిబౌలి హాకీ మైదానంలో సెప్టెంబర్ 4 నుండి 14 వ తేది వరకు నిర్వహించే 6 వ జాతీయ హాకీ ఇండియా సీనియర్ మెన్ ఇంటర్ డిపార్ట్ మెంట్ చాంపియన్ షిప్ పోటీలకు హాకీ తెలంగాణ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ ఇన్ కం టాక్స్ ( తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ) బత్తిని సురేశ్ కి ఆహ్వానం తెలిపారు.గచ్చిబౌలి హాకీ క్రీడమైదనంలో నిర్వహించే చాంపియన్ షిప్ లో మొత్తం దేశ వ్యాప్తంగా వివిధ డిపార్ట్ మెంట్ లకు చెందిన 20 టీంలు పాల్గొనున్నట్లు తెలంగాణ హాకీ ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్, సెక్రటరీ భీం సింగ్ తెలిపారు.టోర్నమెంట్ లో దేశంలోని పలువురు ప్రముఖ హాకీ క్రీడాకారులు , ప్రముఖులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ కం టాక్స్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కళ్లెం సుజాత రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కళ్లెం సుజాత రెడ్డి శుక్రవారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి సోదరి ప్రేమను చూపారు.ఈ సందర్భంగా కళ్లెం సుజాతా రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తో తనకు దశాబ్దాల విడదీయరాని సోదరీ సోదర బంధం ఉందన్నారు. ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు ఎన్ని ముఖ్యమైన పనులు ఉన్న మానుకొని సీఎం రేవంత్ రెడ్డి అన్నకు రాఖీ కట్టందే తన మనసు కుదుటపడదన్నారు.

## ఘనంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. శివకుమార్ గౌడ్ హాజరై శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రహీం,నవీన్, శివాజీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## రాఖీ పండుగ సందర్భంగా పుప్పాల భాస్కర్‌కు రాఖీలు కట్టిన మహిళలు సూరారం డివిజన్‌లో వెల్లివిరిసిన సోదరభావం, ఆత్మీయత



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** సూరారం: రాఖీ పండుగ సందర్భంగా సూరారం డివిజన్‌లో ఆత్మీయత, సోదరభావం వెల్లివిరిసింది. సూరారం డివిజన్‌కు చెందిన మహిళలు, ముస్లిం మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో సిఎంసీ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ నివాసానికి చేరుకుని ఆయనకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు.
ఈ సందర్భంగా మహిళలు భాస్కర్ తమ సోదరుడిగా భావిస్తూ రాఖీలు కట్టి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మతాలకు అతీతంగా సోదరభావం, పరస్పర గౌరవం, ఆత్మీయతను చాటిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, మహిళలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకం తనకు ఎంతో విలువైనవని మహిళలతో తనకున్న ఆత్మీయ అనుబంధానికి ఈ రాఖీ పండుగ కార్యక్రమం నిదర్శనమని అన్నారు. మహిళల గౌరవం, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తూ అండగా ఉంటానని తెలిపారు. రాఖీలు కట్టిన మహిళలకు పుప్పాల భాస్కర్ కుటుంబ సభ్యులు చీరలను బహుకరించి, రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పట్ల గౌరవం, ఆత్మీయతకు ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, లావణ్య, షైనాజ్, సుభద్ర, అర్షియ, ధనలక్ష్మి, భాగ్య తో పాటు సూరారం డివిజన్‌కు చెందిన పలువురు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా ప్రారంభ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లక్కీ డ్రా ప్రారంభ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు పాల్గొని లక్కీ డ్రాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ... "సంవత్సరం తిరిగేలోపు ప్రతి ఆడబిడ్డకు సొంత ఇల్లు ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నారు." అని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు కేవలం నాలుగు గోడలు కాదు... ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భవిష్యత్తుకు భరోసా అని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ. స్టాంప్ ప్రకాష్ – – ఆర్డీవో, కుత్బుల్లాపూర్ జి. సిద్ధార్థ -- ప్రాజెక్ట్ డైరెక్టర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి విమల -- సెక్రటరీ, హౌసింగ్ బోర్డ్ వాణి -- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు -- ఇదే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం! ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం!

## కుత్బుల్లాపూర్ గండిమైసమ్మలో ఇందిరమ్మ ఇళ్ల డ్రా ప్రక్రియ ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ గండిమైసమ్మలో ఇందిరమ్మ ఇండ్లు డ్రా ప్రక్రియ ప్రారంభం – కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇండ్లు కి సంబంధించిన లాటరీని తెలంగాణ హౌసింగ్ బోర్డు ఇంచార్జ్ వాసు ఆధ్వర్యంలో గండి మైసమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లికాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత కింది సురేష్ అరకాల విజయ్ గౌడ్ పాల్గొని డ్రా తీయడం జరిగింది .మొత్తం 5024 ఇళ్లకు గాను 480 మంది లబ్ధిదారులు

## ఆగస్ట్ 29న 'బైఠక్' ప్రత్యక్ష సంగీత విభావరి

Inorbit
Live an Experience

**హైదరాబాద్, ఆగస్ట్ 28 (ప్రజా జ్యోతి) :** సంప్రదాయ షాపింగ్‌కు భిన్నంగా సందర్శకులకు సాంస్కృతిక, సంగీత, వినోద అనుభవాలను అందించే లక్ష్యంతో ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంగీతం, ప్రాంతీయ సంస్కృతి, వినోదం, సామాజిక అనుబంధానికి ప్రాధాన్యమిస్తూ ఆగస్టు నెలలో పలు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 29న 'బైఠక్–ప్రత్యక్ష సంగీత విభావరి'ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆత్మీయ వాతావరణంలో జరిగే ఈ సంగీత సాయంత్రం ద్వారా సందర్శకులు రోజువారీ హడావుడి నుంచి కొంత విరామం తీసుకుని మధురమైన సంగీతాన్ని ఆస్వాదించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. సంప్రదాయ బైఠక్ సమావేశాల తరహాలో కళాకారులు, ప్రేక్షకుల మధ్య సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. సంగీతానికి ప్రధాన ప్రాధాన్యమిస్తూ ప్రేక్షకులకు ప్రత్యేకమైన అనుభూతిని అందించనున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ కేవలం షాపింగ్, ఆహారానికి మాత్రమే పరిమితమైన ప్రదేశంగా కాకుండా సంస్కృతి, సంగీతం, వినోదం, సామాజిక అనుబంధానికి వేదికగా నిలుస్తోందని తెలిపారు. సందర్శకులకు ఆహ్లాదకరమైన, గుర్తుండిపోయే అనుభవాలను అందించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్

### ఏసీపి శ్రీకాంత్ గౌడ్ కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన ఎశ్ఎఫ్ఐ నాయకులు





**రాజేంద్రనగర్, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి)** ఆడపిల్లలను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లల రక్షణ, విద్య, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు.రక్షాబంధన్ సందర్భంగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ ఏసీపి శ్రీకాంత్ గౌడ్ తోపాటు ఎస్ఐలకు పోలీసులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన ఎశ్ఎఫ్ఐ నాయకులు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎల్లప్పుడూ రక్షణగా నిలుస్తున్న పోలీసుల సేవలను గుర్తు చేసుకుంటూ రక్షాబంధన్ సందర్భంగా పోలీసు అధికారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు.రక్షాబంధన్ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలోని మహిళలు, ఆడపిల్లలకు రక్షణ మరియు భద్రత కల్పించే బాధ్యతను గుర్తుచేసే సందర్భంగా చూడాలని అన్నారు. విద్యార్థులను డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.మత్తు పదార్థాల ప్రభావం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి నియంత్రణకు పోలీసులు చేస్తున్న కృషికి ఎస్ఎఫ్ఐ తరఫున పూర్తి సహకారం అందిస్తామని కేవై ప్రణయ్ తెలిపారు. విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సయ్యద్ సోహెల్, నిహారిక, శ్రావణి, కిరణ్, రుద్రాక్ష, సాయి, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువుపై రియల్ దందా

### ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ భూములపై యథేచ్ఛగా కబ్జా ఆరోపణలు
### సర్వే నంబర్లు 24, 25, 26, 27, 42పై అధికారుల నిఘా ఏది?



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి )** కొంపల్లి శివారులోని ఊర చెరువు భూములపై కబ్జాదారుల కన్ను పడిందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. చెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి వెంచర్లుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.చెరువుకు సంబంధించిన సర్వే నంబర్లు 24, 25, 26, 27, 42 పరిధిలో భూముల పరిస్థితిపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెరువు భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం ఉండగానే ఆక్రమణల ఆరోపణలు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోకి వచ్చే భూముల్లో ఎలాంటి కార్యకలాపాలకు అనుమతులు ఇచ్చారనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.అధికారుల కళ్ల ముందే చెరువు భూములు చేతులు మారుతున్నాయా? అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసిన సమయంలో చెరువు నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి వరద ముప్పు తలెత్తితే బాధ్యత ఎవరిదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, సంబంధిత రికార్డులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ హద్దులను అధికారికంగా గుర్తించి, ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు ఉన్నట్లు తేలితే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఊర చెరువు భూముల పరిరక్షణపై అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక కబ్జా ఆరోపణలు మరింత ముదిరే వరకు వేచి చూస్తారా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

# డయాబెటిక్ ఫుట్ కేర్ అవయవాల సంరక్షణపై ఐపాకాన్ 2026

**మొయినాబాద్‌లో 29, 30వ తేదీలలో...**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి),** 2026: దయాబెటిస్ బాధితుల్లో పాదాల సమస్య నివారణ,అవయవాల తొలగింపు నివారించడమే లక్ష్యంగా ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30వ తేదీలలో ఐపాకాన్ 2026 జాతీయ సదస్సు జరగనుంది. మొయినాబాద్‌లోని ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్స్‌లో నిర్వహించనున్నారు. సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ వివరాలు తెలిపేందుకు మలక్‌పేట్ లో ఉన్న అడ్వాన్స్‌డ్ వుండ్ హీలింగ్ క్లినిక్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఏపీఎస్ సూరి మాట్లాడుతూ అవయవాల తొలగింపును నివారించడం,అవయవాలను కాపాడటం, డయాబెటిక్ ఫుట్ తదితర సమస్యలతో బాధపడుతున్న రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమన్నారు. ఈ సమిష్టి సంకల్పాన్ని బలోపేతం చేసే దిశగా ఐపాకాన్ 2026 ఒక కీలక ముందడుగు అన్నారు. వివిధ వైద్య విభాగాల నిపుణులను ఒకే చోటకు చేర్చడం ద్వారా విజ్ఞానం, ఆవిష్కరణలు, క్లినికల్ ప్రాక్టీస్‌ల మధ్య అనుసంధానం ఏర్పరచడమే మా ఉద్దేశం అన్నారు.ప్రపంచ స్థాయి సైంటిఫిక్ ప్రోగ్రామ్‌ను రూపొందించి, అధ్యయనం, సహకారం, ఆవిష్కరణలకు అద్భుతమైన వేదికను సిద్ధం చేసినందుకు తెలంగాణ చాప్టర్‌తో పాటు మొత్తం నిర్వాహక బృందాన్ని అభినందించారు.ఈ సైంటిఫిక్ కార్యక్రమంలో దయాబెటిక్ ఫుట్,అవయవాల సంరక్షణకు సంబంధించిన సమగ్ర అంశాలను చర్చించనున్నారని తెలిపారు.వీటిలో దయాబెటిక్ ఫుట్ రీకన్‌స్ట్రక్షన్, రీవాస్కులరైజేషన్ వ్యూహాలు ఒ పద్ధతులు, లింబ్-సాల్వేజ్ అల్గారిథమ్స్ ఒ ప్రోటోకాల్స్; రీజనరేటివ్ వుండ్ హీలింగ్, బయోలాజికల్ థెరపీలు, హెచ్‌బీఓటీ అనుబంధ చికిత్సలు,ఇన్ఫెక్షన్లు, ఆస్టియోమైలిటిస్; యాంటీబయాటిక్ స్టీవార్డ్‌షిప్; ఆఫ్‌లోడింగ్, నడక తీరు, ప్రివెంటివ్ పోడియాట్రీ స్టెమ్ సెల్స్, పీఆర్‌పీ, డెర్మల్ ప్రత్యామ్నాయాలు, అధునాతన గాయాల సంరక్షణ (అడ్వాన్స్‌డ్ వుండ్ కేర్), డ్రెస్సింగ్‌లు; యాంప్యుటేషన్ నివారణ,పునరావాసం కలవన్నారు.ఈ సదస్సుకు దేశ,విదేశాల నుంచి ఐదు వందల మందికి పైగా




వైద్య నిపుణులు, పరిశోధకులు హాజరుకానున్నారు.వీరిలో దయాబెటాలజిస్టులు, ఎండోక్రైనాలజిస్టులు, వాస్కులర్, ఆర్థోపెడిక్ సర్జన్లు,ప్లాస్టిక్ ఒ రీకన్‌స్ట్రక్టివ్ సర్జన్లు, ఇన్ఫెక్షియస్ డిసీజ్ నిపుణులు,వుండ్ కేర్ ఒ పునరావాస నిపుణులు, పోడియాట్రిస్టులు,పాద సంరక్షణ నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, విద్యార్థులు, అనుబంధ ఆరోగ్య రంగ నిపుణులు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్ బీ అల్వర్, డాక్టర్ జ్ఞానేశ్వర్ అట్టూరు, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ గుడుగాని శ్రీధర్ తదితరులు పాల్గొననున్నారు.

# వనస్థలిపురంలో 'శ్రీస్ క్లౌడ్ కిచెన్' ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)** ఇంటివంట రుచిని, పరిశుభ్రతను, నాణ్యతను కోరుకునే ఆహార ప్రియుల కోసం వనస్థలిపురం పరిసర ప్రాంతాల్లో 'శ్రీస్ క్లౌడ్ కిచెన్' అందుబాటులోకి వచ్చింది. వనస్థలిపురంలోని రెడ్ ట్యాంక్ ఎన్‌జీవో కాలనీ రోడ్డు విజయ కార్ వాష్ సమీపంలో ఈ క్లౌడ్ కిచెన్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రవితేజ, మేనేజర్ కృష్ణ తెలిపారు.కేవలం నెయ్యితోనే తయారీ.. తమ వద్ద తయారయ్యే వంటకాల్లో నాణ్యమైన పదార్థాలను వినియోగిస్తూ, అన్ని ఐటమ్స్‌ను కేవలం నెయ్యితోనే తయారు చేసి అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కస్టమర్ల ఆరోగ్యమే తమకు అత్యంత ముఖ్యమని, రుచితో పాటు పరిశుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడబోమని పేర్కొన్నారు. కస్టమర్లు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ కాపాడుకుంటామని చెప్పారు.వివిధ రకాల రుచికరమైన వంటకాలు..
పనీర్ బిర్యానీ, కబాబ్స్, చికెన్ వింగ్స్, చికెన్ లాలీపాప్స్ తదితర రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయి. ఇంటి




వాతావరణంలో తయారుచేసే హోమ్‌మేడ్, హైజీనిక్, హార్ట్‌ఫెల్ట్ ఆహారమే తమ ప్రత్యేకత అని నిర్వాహకులు పేర్కొన్నారు.కస్టమర్ల సంతృప్తే లక్ష్యం.ఆహారం విషయంలో రుచి ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అందుకే నాణ్యమైన పదార్థాలతో పరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను తయారు చేస్తున్నాం. కస్టమర్లకు మంచి ఆహారాన్ని అందించడంతో పాటు వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా ప్రధాన లక్ష్యం. వనస్థలిపురం, ఎన్‌జీవో కాలనీ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని నిర్వాహకులు కోరారు.ప్రధాన ప్రత్యేకతలు:పనీర్ బిర్యానీ,కబాబ్స్,చికెన్ వింగ్స్,చికెన్ లాలీపాప్స్,నెయ్యితో తయారీ,హోమ్‌మేడ్ రుచి,హైజీనిక్ తయారీ,కస్టమర్ల ఆరోగ్యానికి ప్రాధాన్యం,ఫాస్ట్ డెలివరీ సదుపాయం కలదని నిర్వాహకులు తెలిపారు.

# అనుబంధాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

**మహిళా సాధికారతకు కాంగ్రెస్ పెద్దపీట**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 28 ప్రజా జ్యోతి:** అన్నా చెల్లెళ్ళ అక్కా తమ్ముళ్ల అనుబంధాలకు ఔన్నత్యానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులు మహిళలు మరియు మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తమ సోదరుల శ్రేయస్సు కోరుతూ ఆడబిడ్డలు కట్టే ఈరాఖీల వలన అనుబంధాలు పెరగడమే కాకుండా సమాజంలో ఐక్యతా భావాన్ని అందరిని



కలుపుకొని పోయే తాత్వాన్ని పెంపోందిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమనికి ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, చిందం ఐలయ్య, మంద యాదగిరి రెడ్డి, ఆర్ల శ్రీకాంత్, దండ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు పంబాల కిషోర్, ఎండి అశ్రఫ్, గొరిగే కృష్ణ, దూసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మన్నె బోయిని కృష్ణ యాదవ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అనుబంధం ఎంతో ప్రత్యేకమైనది, పవిత్రమైనది. కాలం మారినా జీవితాంతం తోడుగా నిలిచే అపురూప బంధం ఇది...అక్కచెల్లెళ్లత తో హైదరాబాద్,మన్నే బోయిన కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సోఫిల్గుడా. రాంనగర్. మల్లాపూర్.. నివాసంలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న.ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ,ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీక అన్నారు తో కలిసి రక్షాబంధన్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు,శాంతి, ఆరోగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏం గోపాల్ యాదవ్ మాజీ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్. ఎంబి విజయకుమార్ యాదవ్ రాష్ట్ర ఐఎన్ టి యు సి.నాయకుడు జి భారతి.మారం పుష్పలత యాదవ్.జై వసంత యాదవ్ ఏం రేణుక యాదవ్.జ.అశోక్ బాబు



యాదవ్.ఎం వినోద యాదవ్.ఏం పుష్పలత యాదవ్.ఎం బి దుర్గా మాధవి యాదవ్. మౌనిక యాదవ్ శివ. తనౌ కుమార్. తేజస్ కుమార్. పర్ణిక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క కొండ సురేఖ

రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మి,సభ్యులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బ్రహ్మకుమారీస్,మహిళా కాంగ్రెస్ నాయకులు, మలక్ పేట్ లోని గవర్నమెంట్ హైస్కూల్ ఫర్ ది బ్లైండ్ గర్ల్స్ విద్యార్థినిలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు28,ప్రజాజ్యోతి:**బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల మహేందర్ పుట్టినరోజు సందర్భంగా నాచారం లోని సాధన లో నిర్వహించిన కేక్ కటింగ్ పండ్ల పంపిణీ కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకుల మహేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. సాధనలో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేసి, వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఆకుల మహేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నార్త్ కళ్యాణపురిలో అంగరంగ వైభవంగా గోర్ బంజారాల (లంబాడీలు) తీజ్ పండుగ

**ఉప్పల్,ఆగస్ట్28,ప్రజాజ్యోతి:** గోర్ బంజారాల (లంబాడీలు) తీజ్ పండుగను నార్త్ కళ్యాణ్ కాలనీలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.తీజ్ పండుగను గూగులోత్ రాజన్న నాయక్ బానోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే తీజ్ పండుగను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి స్థానిక మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు నార్త్ కళ్యాణపురి లోని రాజన్న నాయక్ వారి నివాసం యందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 300 బంజారాలు వారి కుటుంబాలతో కలిసి భాజ భజంత్రీల తో బంజారాల ఆట పాట లతో నార్త్ కళ్యాణ్ నుండి బాలాజీ ఎంక్లేవ్ మీదుగా బ్యాంక్ కాలనీ పార్క్ వరకు ఊరేగింపు గా బయలు దేరి బ్యాంక్ కాలనీ పార్కులో నిమజ్జన కార్యక్రమంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో గోర్ బంజారాలు శ్రీరామ్, నాగేందర్, బద్రు, మోతిలాల్, బద్రు నాయక్, రఘు, విజయ్, రాజు నాయక్, నెహ్రూ నాయక్, సుమారు 300 కుటుంబాలు పాల్గొన్నారు.



## మియాపూర్ సర్కిల్ లో అక్రమ షెడ్లు కూల్చివేత




**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని సర్వేనెంబర్ 44/4 లో మియాపూర్‌లో జీహెచ్ఎంసీ అధికారులు అక్రమ షెడ్లను కూల్చివేశారు. అదేవిధంగా సస్పెండ్ అయిన గడ్డం శీను మళ్లీ ప్రత్యక్షం .శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మియాపూర్ బీకే ఎన్ క్లే రోడ్డు పక్కన రెండు పెద్ద షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయి.ఈ విషయంలో సంబంధిత అధికారులకు సమాచారం వెళ్లిపోవడంతో అక్రమ షెడ్లను తొలగిం చేందుకు అధికారులు నేరుగా జెసిబి తీసుకొచ్చి షెడ్లు తొలగించడం జరిగింది. అక్రమ షెడ్లను ఎట్టి పరిస్థితుల్లో తొల గిస్తామన్న వాదనలు వినిపిస్తున్నప్పటి కీ,నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను అధికారులు శుక్రవారం రోజు డెమాలిషన్ యంత్రాలతో కూల్చివేశారు.అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు,నిబం ధనల ఉల్లంఘనలను పరిశీలించిన అనంతరం అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది.ఇటీవల కొన్ని పత్రికలలో చందానగర్ జిహెచ్ఎంసి లో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ,ఇతనిపై పలు ఫిర్యాదులు ఉన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు సస్పెండ్ చేసినట్లు వాళ్లు ప్రింట్ మీడియాలలో వార్తలు ప్రచురిత మై వారం గడవకముందే మళ్లీ గడ్డం శీను కూల్చివేతల దగ్గర దర్శనం కావడం చాలా మంది జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాజాగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, శేరిలింగంపల్లి నియోజకవర్గం

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఖాజాగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మహిళా నాయకురాళ్లు అంజమ్మ, బాలమణి,మాధవి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కి రాఖీ కట్టడం జరిగింది.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# మేడ్చల్‌లో తొలిసారిగా నవజాత శిశువులకు అత్యాధునిక ఐసీయూ



**మేడ్చల్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో తొలిసారిగా నవజాత శిశువుల కోసం అత్యాధునిక నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్‌ఐసీయూ) అందుబాటులోకి వచ్చింది. మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో ప్రముఖ చిన్నపిల్లల వైద్య సంస్థ లోటస్ హాస్పిటల్స్ సాంకేతిక సహకారంతో ఏర్పాటు చేసిన లెవల్--3 ఎన్‌ఐసీయూను శుక్రవారం ఉదయం ప్రముఖ పీడియాట్రిషియన్, లోటస్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డా. వి.ఎస్.వి. ప్రసాద్ ప్రారంభించారు. ఆరు పడకలతో ఏర్పాటు చేసిన ఈ ఎన్‌ఐసీయూలో ఇన్ఫెక్షన్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆక్సిజన్ లోపం, పాలు తాగలేకపోవడం, నెలలు నిండకముందే జన్మించిన శిశువులు, తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులకు అత్యవసర చికిత్స అందించనున్నారు. వెంటిలేటర్, ఇంక్యుబేటర్, ఉష్ణ సంరక్షణతో పాటు శ్వాసకోశ చికిత్సకు అవసరమైన అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా డా. వి.ఎస్.వి. ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో నవజాత శిశువులకు స్థానికంగానే వెంటనే చికిత్స అందిస్తే విలువైన ప్రాణాలను కాపాడవచ్చన్నారు. మేడ్చల్‌లో తొలిసారిగా ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయం అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. నేటి నుంచి ఎన్‌ఐసీయూ సేవలు రోగులకు అందుబాటులో ఉంటాయని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈఓ ఐనిష్ మర్చంట్, మెడిసిటీ హాస్పిటల్స్ మెడికల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డా. సి. గీతతో పాటు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతతోనే ఆర్థిక భద్రత

ప్రజలకు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించాలి
ఎల్‌డీఎం సుశీల్‌కుమార్
రంగారెడ్డి జిల్లాలో గోడ పోస్టర్ల ఆవిష్కరణ



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** ప్రజలు ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకుని బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎల్‌డీఎం సుశీల్‌కుమార్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఆర్‌బీఐ, వీఐడీఎస్, సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు పొదుపు, బ్యాంకింగ్ సేవలు, రుణాలు, ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సీనియర్ మేనేజర్ (బిజినెస్) అరుణ్ కుమార్, వివిధ బ్యాంకుల బ్రాంచి మేనేజర్లు, రంగారెడ్డి జిల్లా సిఎఫ్ఎల్ కౌన్సెలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లూ.. ఆధారాలు సిద్ధం చేసుకోండి

ఎస్ఐఆర్ నోటీసులపై అప్రమత్తంగా ఉండాలి
నో మ్యాపింగ్, వ్యత్యాసాలుంటే సరైన పత్రాలతో విచారణకు రావాలి
తహసీల్దార్ కృష్ణయ్య



**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న వారు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య సూచించారు. ముడిమ్యాల గ్రామంలోని 265, 266 పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య పాల్గొని ఎస్ఐఆర్ పై ప్రత్యేక సూచనలు చేశారు. నో మ్యాపింగ్, వ్యత్యాసాల నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందకుండా, నోటీసులో పేర్కొన్న అంశానికి సంబంధించిన ఆధారాలతో విచారణకు హాజరు కావాలని తెలిపారు. పాత ఓటర్ల జాబితాలో తమ పేరు, తల్లిదండ్రులు లేదా భర్త పేర్లు ఉన్న వివరాలు అందుబాటులో ఉంటే సమర్పించవచ్చన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్, రేషన్‌కార్డు, కుటుంబ రిజిస్టర్, నివాస ధ్రువీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పేరు, చిరునామా, కుటుంబ సంబంధాల్లో వ్యత్యాసాలు ఉంటే వాటిని నిరూపించే సంబంధిత ప్రభుత్వ పత్రాలను అందజేయవచ్చని వివరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కృష్ణయ్య తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకోవాలని, సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో బూత్ స్థాయి అధికారులు, సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

# మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

రవికుమార్ యాదవ్ కు రాఖీ కట్టిన బీజేపీ మహిళా నాయకురాలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ కి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్ కి పలువురు బీజేపీ మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.హఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష-మహేష్ యాదవ్,అంజయ్య నగర్ బీజేపీ నాయకురాలు ఆమని,అలాగే వివిధ డివిజన్లకు చెందిన మహిళా నాయకురాళ్లు భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్‌లకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ...రాఖీ పండుగ అనేది అక్కాతమ్ముళ్ళు, అన్నాచెల్లెళ్ళ ప్రేమానురాగాలకు ప్రతీక. ఒకరికొకరు రక్షణగా,నిలుస్తూ, సంతోషాలను పంచుకునే విశిష్టమైన పండుగ ఇది. తోడబుట్టిన బంధం మాత్రమే కాకుండా సమాజంలో సోదరభావాన్ని, రక్షణ భావాన్ని పెంపొందించడంలో రాఖీ పౌర్ణమి కీలక పాత్ర పోషిస్తుంది.అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్,దేవాల్ యాదవ్, సీతారామరాజు,జితేందర్,రాజు యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాఖీ పండుగ.. సోదరభావానికి ప్రతీక

దేశం, ధర్మం పట్ల బాధ్యతతో మెలగాలి:
బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి
కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**చేవెళ్ల, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి అన్నారు. విద్యార్థులు సమాజం, దేశం పట్ల బాధ్యతతో మెలగాలని సూచించారు. చేవెళ్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అనంత్ రెడ్డి రాఖీ పౌర్ణమి పండుగ విశిష్టతను వివరించారు. సోదరభావంతో పాటు దేశం, ధర్మం, సమాజ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు 'నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనిద్దరం ఈ దేశానికి, ధర్మానికి రక్ష' అంటూ ప్రతిజ్ఞ చేశారు. దేశం, ధర్మం, సమాజ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతినబూనారు. రాఖీ వేడుకలతో విద్యాలయంలో సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రసేనారెడ్డి, చేగురి ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**కొంపల్లి, ఆగస్టు 28 ప్రజా జ్యోతి:-** రానున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సిఎంసి కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య, డి ఈ కొంపల్లి జిహెచ్ఎంసి విరాట్, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సీఐ విజయ్ వర్ధన్, ఎస్సై రాజు పాటు సంబంధిత అధికారులు కొంపల్లి చెరువు, దూలపల్లి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్‌ల ఏర్పాటు, బ్యారికేడింగ్, లైటింగ్, విద్యుత్ సౌకర్యాలు, రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ బందోబస్తు, అత్యవసర సేవలు, భక్తులు మరియు ప్రజల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్రంగా సమీక్షించారు.నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి , పోలీస్ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేలా సహకరించాలని అధికారులు కోరారు.

# పేదల ఇంటి కల.. ప్రభుత్వ బాధ్యత

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు
ఎమ్మెల్యే కాలే యాదయ్య
ఇబ్రహీంపల్లి వార్డులో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను



సాకారం చేయడమే ప్రభుత్వ బాధ్యతని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రాహీంపల్లి వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు బి.సత్యం, ఎర్రవల్లి రాములు నిర్మించుకున్న ఇళ్లను ఎమ్మెల్యే ప్రారంభించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కలుగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతన గృహాల్లో లబ్ధిదారులు కుటుంబాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, దావల్గారి గోపాల్‌రెడ్డి, కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మధుసూదన్, గుప్తా, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, జగన్‌గౌడ్, మహమూద్, ఖలీం, శివకుమార్, కృష్ణ, ఖదీర్, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిరియాల ప్రీతమ్‌కు రాఖీ కట్టిన మహిళా సోదరులు




**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** చందానగర్ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళా సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ విశిష్టతను వారు గుర్తు చేసుకున్నారు. మహిళా సోదరుల ఆత్మీయతకు మిరియాల ప్రీతమ్ గారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారికి స్వీట్స్ మరియు చీరలు పంచిపెట్టారు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మహిళల సంక్షేమం, భద్రత కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రజిని,కుమారి తులసి,ధనలక్ష్మి ,బ్రహ్మకుమారి సమాజం సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బండమాదారంలో మట్టి మాఫియా హల్‌చల్..

**అధికారుల నిఘా ఎక్కడ**

**248 సర్వే నంబర్‌లో**

**రాత్రింబవళ్లు మట్టి తవ్వకాలు..**







**మేడ్చల్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ రెవెన్యూ పరిధి ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని బండ మాదారంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సర్వే నంబర్ 248లో రాత్రి పగలు అనే తేడా లేకుండా భారీ హిటాచీలతో మట్టి తవ్వి తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. జక్కుల కుమార్, దాదీ సత్యనారాయణ, గణేశ్, బాలేష్, మహిపాల్ తదితరులు మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది. ప్రభుత్వ భూముల నుంచి అనుమతులు లేకుండా మట్టి లేదా ఇతర మైనర్ మినరల్స్ తవ్వి తరలిస్తే ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతో పాటు భూస్వరూపం మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి రాత్రివేళల్లో కూడా తవ్వకాలు, వాహనాల రాకపోకలు జరుగుతున్నాయంటున్నా రెవెన్యూ, గనులు--భూగర్భశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ మైనర్ మినరల్ కన్సెషన్ నిబంధనలు--1966 ప్రకారం సాధారణ మట్టి వంటి మైనర్ మినరల్స్ తవ్వకాలకు లీజ్ లేదా అనుమతి అవసరం కాగా, అక్రమ తవ్వకాలు, రవాణాపై జరిమానాలు విధించే అధికారం అధికారులకు ఉంది. మైన్స్ అండ్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 1957లోని నిబంధనల ప్రకారం కూడా అనుమతులు లేకుండా ఖనిజాల తవ్వకం, రవాణా, నిల్వపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ భూముల విషయంలో సంబంధిత రెవెన్యూ నిబంధనలు, తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం వర్తించే అంశాలను కూడా అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. తెలంగాణ గనులు--భూగర్భశాఖ స్వయంగా అక్రమ మైనింగ్, తవ్వకాలు, ఖనిజాల రవాణా, నిల్వపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తమ శాఖకు ఉందని పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో సర్వే నంబర్ 248లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న తవ్వకాలపై అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, భూమి ఎవరిది, తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా, ఎంత పరిమాణంలో మట్టి తరలించారు, రాయల్టీ/సీనియరేజ్ ఫీజు చెల్లించారా, ఏ వాహనాలతో తరలిస్తున్నారు అనే అంశాలను పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు తవ్వకాలకు ఉపయోగించిన యంత్రాలు, వాహనాలను సీజ్ చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రికవరీ చేయాలని కోరుతున్నారు. మట్టి తవ్వకాలు జరుగుతున్నాయా? అనుమతులు ఉన్నాయా? అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? అనే ప్రశ్నలకు రెవెన్యూ, గనులు--భూగర్భశాఖ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

# ఖాజాగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం శేరిలింగంపల్లి నియోజకవర్గం

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఖాజాగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మహిళా నాయకురాళ్లు అంజమ్మ, బాలమణి,మాధవి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# మొయినాబాద్‌లో ఘనంగా రాఖీ వేడుకలు

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ



**మొయినాబాద్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను మొయినాబాద్ పట్టణంతో పాటు మండల పరిధిలో ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ఇళ్లలో పండుగ సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు తమ సోదరులకు రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షించారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు బహుమతులు అందించి ప్రేమాభిమానాలను చాటుకున్నారు. పలుచోట్ల కుటుంబ సభ్యులు ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. దీంతో పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ పండుగ సందర్భంగా మహిళలు రాఖీలు, పూజా సామగ్రి కొనుగోలు చేయడంతో మార్కెట్లలో సందడి కనిపించింది. చిన్నారులు సైతం రంగురంగుల రాఖీలు ధరించి ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. సోదరులు తమ సోదరీమణులకు రక్షణగా ఉంటామని భరోసా ఇస్తూ రాఖీ పండుగ ప్రాధాన్యతను చాటుకున్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయతలను మరింత బలోపేతం చేసే పండుగగా రాఖీ నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలు, అనుబంధాలను గుర్తుచేసే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకున్నారు.

# ఫీజుల దోపిడీని అరికట్టాలి



**మేడ్చల్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి, సమగ్ర ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని సీపీఎం మేడ్చల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం నాయకులు గోడ పోస్టర్లు అతికించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫారాలు, రవాణా తదితర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు. ఫీజుల నిర్ణయం, వసూళ్లు, ఇతర చార్జీలపై పారదర్శక నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు చేసి, కమిటీల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రతినిధులకు స్థానం కల్పించాలని కోరారు. విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ నుంచి కాపాడి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, అందరికీ ఉచిత, నాణ్యమైన విద్య అందించాలని, కామన్ స్కూల్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎన్. కృష్ణ, శ్రీను, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ సభలను సక్సెస్ చేయాలి

**కార్మిక సమస్యలపై మహాసభల్లో చర్చిస్తాం**

**కరీంనగర్‌కు వందలాది మంది కార్మికులు తరలిరావాలి**


**ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి**




**చేవెళ్ల ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్మిక ఉద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి తెలిపారు. సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని లేబర్ అడ్డ వద్ద మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ఏఐటీయూసీ దేశంలోనే బలమైన కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్మిక పోరాటాలు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 6న కరీంనగర్‌లో జరిగే కార్మిక బహిరంగ సభకు వందలాది మంది కార్మికులు తరలిరావాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లాలో లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించేందుకు నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం. సుధాకర్‌గౌడ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మక్బూల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు, బీఓసీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, హనుమంత్, శంకర్, మల్లయ్యతోపాటు భవన నిర్మాణ రంగ కార్మికులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు

హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి సృజన




**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణంలో ఉన్న భవనాలపై ఆగస్టు 28, 2026న మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించింది. శుక్రవారం 22 అనధికార నిర్మాణాలను గుర్తించారు. చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో 14 భవనాలను కూల్చివేయగా, 2 నోటీసులు జారీ చేశారు. గుర్తించిన మిగిలిన 6 కేసులను తదుపరి కూల్చివేత చర్యల కోసం నిర్దేశిత విధానం,వర్తించే నిబంధనల ప్రకారం తీసుకుంటున్నారు. అనధికార నిర్మాణాలను గుర్తించి,వాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత టౌన్ ప్లానింగ్,ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను కమిషనర్ ఆదేశించారు. గుర్తించిన అన్ని అనధికార నిర్మాణాలపై నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడుతూ సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను కొనసాగిస్తుంది అని తెలిపారు.

# పో కర్ణ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు మృతికి బాధ్యులైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి.

ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్



**నందిగామా ఆగస్టు 28 (ప్రజజ్యోతి).** 30 సంవత్సరాల వయసు కలిగిన పప్పు యాదవ్ అనే కార్మికుడు ఆ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఈరోజు పరిశ్రమకు సంభందించిన గదులలో పని చేస్తూ ఉన్న సందర్భంలో చాతిలో తీవ్రమైన నొప్పి వస్తుందని నన్ను ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించండి అని వేడుకున్న కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడం వల్లనే కార్మికుడు చనిపోయే పరిస్థితి వచ్చిందని పర్వతాలు తెలిపారు. చనిపోయిన తర్వాత ఏదో ప్రయత్నం చేస్తున్నట్టు హుటాహుటిన హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి నామమాత్రం చికిత్స చేయించినట్టు డ్రామాలు ఆడి పప్పు యాదవ్ చావును సాధారణ చావుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని ఆ కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని పర్వతాలు డిమాండ్ చేశాడు. లేనిపక్షంలో ఆ కార్మికుడి కుటుంబం తరపున కంపెనీ ముందు బైఠాయించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించాడు. నందిగామ మండల పరిధిలోని మేతగూడ గ్రామ శివారులో గల పో కర్ణ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న వలస కార్మికుడు పరిశ్రమలో పనిచేస్తూ చనిపోతే కట్టుకథ అల్లి ఛాతిలో నొప్పి వస్తుందని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించడం దుర్మార్గమని, చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు.

# పేదింటి ఆడబిడ్డకు వివాహ కానుక.

పదివేల రూపాయలు అందించిన ఏఎంసీ డైరెక్టర్ రాజు

ఖానాపూర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 28 ప్రజా జ్యోతి:** పేదింటి ఆడబిడ్డకు వివాహ కానుకగా, ఏఎంసి డైరెక్టర్ దొంతరమోని రాజు, ఆడపడుచు కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల అందించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పదవ వార్డు ఖానాపూర్ గ్రామానికి చెందిన, పండి మైసమ్మ యాదయ్యల కుమార్తె వివాహం ఈనెల 26న జరగగా, ఆ యొక్క ఆడపడుచు వివాహ కానుకగా, కౌన్సిలర్ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం, శుక్రవారం రోజున పదివేల రూపాయలు అందించిన, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు, మానవతా సహృదయాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, ఖానాపూర్ అభివృద్ధి లక్ష్యంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**రాఖీతో మరింత బలమైన అనుబంధం**

**ఎమ్మెల్యే యాదయ్యకు రాఖీ కట్టిన కౌన్సిలర్ కళ్యాణి యాదగిరి**







**చేవెళ్ల, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు చేవెళ్లలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలో ఎక్కడ చూసినా రాఖీల సందడి, స్వీట్ల హడావుడి కనిపించింది. చిన్నారుల నుంచి మహిళల వరకు సోదరులకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు.

**ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన కౌన్సిలర్**

రాఖీ పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు మున్సిపల్ కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి రాఖీ కట్టారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్యకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధం, ఆత్మీయతను ప్రతిబింబించేలా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ కట్టిన అనంతరం ఎమ్మెల్యే యాదయ్య కౌన్సిలర్ కళ్యాణి యాదగిరిని అభినందించారు. కుటుంబ బంధాలకు విలువనిచ్చే రక్షాబంధన్ పండుగ ప్రతి ఒక్కరిలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

**పట్టణంలో పండుగ సందడి**

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని చేవెళ్లలోని ప్రధాన కూడళ్లు, దుకాణాలు సందడిగా మారాయి. రాఖీలు, స్వీట్లు, పండ్లు, పూజా సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్లలో రద్దీ నెలకొంది. మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో రాఖీలు కొనుగోలు చేసి తమ సోదరులకు కట్టారు. పలు కుటుంబాల్లో సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి వారి ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు. సోదరులు సైతం అక్కాచెల్లెళ్లకు కానుకలు అందించి తమ ప్రేమను చాటుకున్నారు. దీంతో చేవెళ్ల పట్టణంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

# బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిజెఆర్ కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి కి రాఖీలు కట్టిన మహిళా కార్యకర్తలు**



**ఉప్పల్,ఆగస్టు28,ప్రజాజ్యోతి** బీఆర్ఎస్ నేత జితేందర్‌రెడ్డికి రాఖీ కట్టిన మహిళలు ఉప్పల్‌లోని బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్‌రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) కార్యాలయంలో రాఖీపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు.. జితేందర్‌రెడ్డికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో జీనత్ బేగం, నస్రీన్, జయరెడ్డి, కనీజ్ ఫాతిమా, శ్యామల, పద్మారెడ్డి, మమతా రెడ్డి, రైసా, కావ్య, సుజాత, లత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్

**రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన షాబాద్ సోనియా దర్శన్**



**మొయినాబాద్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్ రాఖీ పండుగ సందర్భంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం ఆశీస్సులు పొందారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సోనియా దర్శన్ మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రేమ, ఆప్యాయత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని సోనియా దర్శన్ తెలిపారు,

# తెలంగాణలో ప్రతి ఆడపడుచుకు రక్షణగా రేవంత్ అన్న ప్రభుత్వం

**మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: జ్యోతి భీమ్ భరత్**

**సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి ఆశీస్సులు పొందిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**



**మొయినాబాద్ :ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అరాచకాల నేపథ్యంలో తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల రక్షణ, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

శుక్రవారం రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీఎం చూపిన ప్రేమ, ఆప్యాయత, సోదరభావం ప్రతి తెలంగాణ ఆడపడుచుకు గర్వకారణమని జ్యోతి భీమ్ భరత్ అన్నారు. మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడే తనలాంటి సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.

అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు పొందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు యాష్కీ గౌడ్‌ను కూడా వారి నివాసంలో కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని మహిళల తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రాఖీ వేడుకను జిల్లాలోని ప్రతి మహిళకు అంకితం చేస్తున్నట్లు జ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.

# చౌడాపూర్‌లో శివాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు -- వైభవంగా ప్రత్యేక పూజలు**

**హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్ రెడ్డి**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 28 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన శివాలయ పునర్నిర్మాణ పనులకు హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు,దాతల సహకారంతో భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.వందల ఏళ్ల నాటి శివాలయాన్ని అద్భుతమైన ఆధ్యాత్మిక శోభతో,భక్తుల మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మించేందుకు గ్రామస్తులు, దాతలు, భక్తుల సహకారంతో ముందుకు సాగాలని అన్నారు.శివాలయ పునర్నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి అందరూ ఐక్యంగా సహకరించాలని కోరారు.

మన ఆలయం -- మన బాధ్యత అనే సంకల్పంతో చౌడాపూర్ గ్రామంలోని శివాలయంతో పాటు కిచన్నాపల్లి హనుమాన్ ఆలయం,ఇతర దేవాలయాల అభివృద్ధి,పునర్నిర్మాణానికి కూడా ప్రతి ఒక్కరూ ముందుండి సహకరించాలని పిలుపునిచ్చారు.హిందూ ధర్మం,ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు ప్రదీప్ జోషి,మఠం రాజశేఖర్,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల నర్సింలు,ఎరుకలి కృష్ణయ్య,గాదె రాజశేఖర్,శివకుమార్,సాంబయ్య,బి.శ్రీనివాసులు,బంధ్యయ్య,బి .వెంకటేష్,బోయిని బాల్‌రాజ్,పాల రాజశేఖర్,శశిధర్,పాల వెంకటయ్య,సింగరామోని శ్రీను,సైదుపల్లి అంజి,నరేష్, నర్సింలు, సత్తయ్య,చాకలి యాదయ్య,పాల కృష్ణయ్య,బొర్ర రమేష్,వినయ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మక్తటాపూర్‌కు చెందిన ఉద్యోగులు రామచందర్, రవి,చౌడాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివాలయ పునర్నిర్మాణాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, ఆలయ నిర్మాణం అందరి భాగస్వామ్యంతో ముందుకు సాగాలని కమిటీ సభ్యులు కోరారు.



# ఆగస్టు 30న పరిగిలో బీఎంపీ తెలంగాణ 6వ మహాసభ

**కరపత్రాల ఆవిష్కరణ.. బహుజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి: పాత్లావత్ గట్ట్యా నాయక్**



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) తెలంగాణ రాష్ట్ర 6వ మహాసభ ఈ నెల 30న పరిగి పట్టణంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు బీఎంపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ తెలిపారు. మహాసభకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, మూలనివాసి బహుజన సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. రానున్న జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చడం, ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించడం, దేశ రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) అమలు చేయడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై మహాసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరినాయక్, భారత్ ముక్తి మోర్చా (బీఎంఎం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ అధ్యక్షులు రవీందర్ నాయక్, ఓబీసీ మోర్చా నాయకులు చేర్క సత్తయ్య, బీఎంపీ మండల నాయకులు మూడవత్ రవీందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ-జీ రామ్‌జీతో గ్రామీణులకు 125 రోజుల ఉపాధి

**తాండూరు మండల ఉపాధి హామీ అధికారుల సూచనలు**





**ప్రజా జ్యోతి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:-** గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎన్నో కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్--గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) వీబీ-జీ రామ్‌జీ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందని తాండూర్ మండల ఉపాధి హామీ ఎపిఓ నర్వోత్తం రెడ్డి,ఈసి మధు సుదన్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం రోజు తాండూరు మండలం వీరారెడ్డి పల్లి గ్రామం గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎన్నో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా కార్యచరణ రూపొందించింది అని చెప్పారు. ఒక కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వరకు వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీ లభిస్తుందన్నారు. గతంలో ఉన్న 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచడం ఈ పథకంలోని ప్రధాన మార్పు అన్నారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, వ్యవసాయం--జీవనోపాధికి సంబంధించిన పనులు, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారని చెప్పారు. సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ, డిజిటల్ మానిటరింగ్, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకతపై ప్రత్యేక నిఘా ఉంటుంది అన్నారు. దరఖాస్తు చేసిన ఏ కుటుంబానికైనా ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భృతి వంటి సౌకర్యం ఉందన్నారు. అంతే కాకుండా వేతనాల చెల్లింపులో ఆలస్యం జరిగితే పరిహారం వంటి నిబంధనలు కూడా చట్టంలో ఉన్నాయన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యేన్నం కవిత జగదీశ్, గ్రామ పెద్దలు నారాయణ,వై నర్సిములు, జగదీశ్, అంగన్వాడి టీచర్ సుదా రాణి ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగదేవతల ప్రతిష్టాపన మహోత్సవాలు

గాజీపూర్ గ్రామంలో కొలువు తీరానున్న దేవతామూర్తులు



**పెద్దేముల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో శ్రీ వెంకట చెన్నకేశవ స్వామి, నాగ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శ్రీ స్వస్తిశ్రీ పరాభవ నామసంవత్సరం శ్రావణ బ పాద్యమి తేది 29 ఆగస్టు 2026 శనివారం నుండి తేది 31ఆగస్టు 2026 సోమవారం వరకుజరుప తల పెట్టిన దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో వెల్లడించారు. నేటి శనివారం ఉదయం 07 గంటల 30 నిముషాలకు స్వస్తివచాకము వేదమంత్రాల సాక్షిగా జరపతలపెట్టిన గణపతి పూజ, గోపూజ, పుణ్యవచనం, బుత్విగ్వరణం, రక్షాభందనం, అఖండ దీపారాదన, మత్రుకాపూజ, నాందీ- ఇడావాచనం, అంకురారోపణం, సర్వతో భద్రమండల దేవతాస్థాపనం, వాస్తుపీఠస్థాపనం. నవగ్రహా మండల దేవతా స్థాపనము, యోగిని పీఠ స్థాపనం, క్షేత్ర పాలాకస్థాపనం, మంటప సంస్కారం, అగ్యతోరణ ప్రతిమా శోధనం, నేత్రోన్మీలినం, ప్రసాద సంస్కారం, శిల్ప గృహత్ విగ్రహానయనం, జలాధివాసం వంటి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. మరుసటి రోజు ఆదివారం ఉదయం 07 గంటలకు ఆవాహిత స్థాపిత దేవతా పూజనం, వంకాల మంత్ర వాహనం, ఆవాహిత దేవతా ఆవ్వాసం, ధ్యాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముడవ రోజు న 31 ఆగస్టు 2026 సోమవారం ఉదయం ఆవాహిత దేవతా పూజనం మూల మంత్ర ఆహ్వానం, శయ్యాదివాసం, గర్క సంస్కార కుర్మశిలా పిండికా సంస్కారం, న్యాస యంత్ర స్థాపన, మూర్తి ప్రతిష్ఠా, ప్రతిష్టాంగ హోమం మూర్తి పూజ, విసర్జనం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరగనున్నట్లు చెప్పారు. ఇట్టి పూజ మహోత్సవానికి గ్రామ ప్రజలతో పాటు బంధువులు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు పలువురు రాజకీయ నేతలు హాజరుకానున్నట్లు చెప్పారు.

# సోదరితో రాఖీ కట్టించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, అనిల్ రెడ్డి

రక్షా బంధన్ సందర్భంగా కుటుంబ సభ్యులతో వేడుకలు -- ప్రతి సోదరికి అన్నదమ్ములు అండగా నిలవాలని ఆకాంక్ష





**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** రక్షా బంధన్ పండుగ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి వారి సోదరి అర్చన రెడ్డి చేత రాఖీ కట్టించుకుని పండుగను ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య రక్షా బంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, రక్షా బంధన్ అనేది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని అన్నారు. ప్రతి సోదరికి అన్న లేదా తమ్ముడు ధైర్యంగా, అండగా, రక్షణగా నిలవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులందరూ ప్రేమాభిమానాలతో, సంతోషంగా రాఖీ పండుగను జరుపుకోవాలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు పంచుకుని పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ఉద్యోగ మేళా విదేశీ కొలువులకు భాషా శిక్షణ

జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీనివాస్

**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28( ప్రజా జ్యోతి):** విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతను సన్నద్ధం చేసే లక్ష్యంతో కొడంగల్‌లో ఉద్యోగ మేళా, విదేశీ భాషా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టి ఓ ఎం సి ఓ ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమం ప్రారంభం కానందుని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన భాషా నైపుణ్యాలను యువతకు అందించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉపాధి, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. ముఖ్యంగా నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్ ఉన్న దేశాల్లో ఉద్యోగ అవకాశాలు, విదేశీ భాషా శిక్షణకు సంబంధించిన వివరాలను అభ్యర్థులకు అందించనున్నారు. జర్మనీ, ఆస్ట్రియా, ఐర్లాండ్, ఒమన్, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, దుబాయ్ (యూఏఈ), మారిషస్ తదితర దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అభ్యర్థులకు సమాచారం అందించనున్నారు. విదేశీ ఉద్యోగాలను ఆశిస్తున్న యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని అంతర్జాతీయ స్థాయిలో కెరీర్‌ను నిర్మించుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది.

# ఘనంగా మండల వ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు



**బంట్వారం, 28 (ప్రజా జ్యోతి) :** అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రేమానురాగాలకు ప్రత్యేకంగా జరుపుకునే రాఖీ పండుగ వేడుకలు బంట్వారం మండల పరిధిలోని తోర్మామిడి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు, తమ సోదరులకు రాఖీ కట్టేందుకు సోదరీమనులు సుదూర ప్రాంతాల నుండి తరలిరావడంతో మండలంలోని అన్ని గ్రామాలు కోలాహలంతో సందడిగా మారాయి. కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించుకున్నారు. రక్షాబంధన్ వేడుకతో మండలంలో సందడి వాతావరణం నెలకొంది.

# రక్షాబంధన్ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** రక్షాబంధన్ సందర్భంగా పరిగిలోని ఓం శాంతి బ్రహ్మకుమారీల ప్రతినిధులు ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని అన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా, ప్రేమానురాగాలతో, సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# రాఖీ పౌర్ణమి వేడుకలకు సర్వం సిద్ధం

అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా రక్షాబంధన్



**యాలాల్, ఆగస్టు 28: ప్రజా జ్యోతి** అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలకు సర్వం సిద్ధమైంది. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రజలు సంప్రదాయబద్ధంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. 2026లో రక్షాబంధన్‌ను ఆగస్టు 28న నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి, వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను ఆకాంక్షిస్తారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు అండగా ఉంటామని హామీ ఇస్తూ బహుమతులు అందజేస్తారు. దీంతో ఇళ్లలో పండుగ సందడి నెలకొంది.

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మార్కెట్లలో రంగురంగుల రాఖీలు, స్వీట్లు, పండ్లు, బహుమతి వస్తువుల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉత్సాహంగా రాఖీ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ ఏడాది పౌర్ణమి తిథి ఆగస్టు 27న ప్రారంభమై ఆగస్టు 28న ఉదయం వరకు కొనసాగడంతో పండుగ తేదీపై తొలుత కొంత సందిగ్ధత నెలకొంది. ఉదయ తిథిని పరిగణనలోకి తీసుకుని ఆగస్టు 28న రక్షాబంధన్ జరుపుకోవాలని పండితులు సూచించారు. కుటుంబ బంధాలకు ప్రతీక: రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టే పండుగ మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు, అనుబంధాలను మరింత బలోపేతం చేసే పర్వదినంగా భావిస్తారు. దూర ప్రాంతాల్లో ఉన్న సోదరసోదరీమణులు సైతం ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, ఆన్‌లైన్ బహుమతుల ద్వారా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.

# 8వ వార్డులో వీధి దీపాల మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్ హాబిబునిస్సా అయ్యూబ్



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలో రాత్రి వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీధి దీపాల మరమ్మతు పనులను కౌన్సిలర్ హబీబునిస్సా అయ్యూబ్ ఆధ్వర్యంలో చేపట్టారు. వార్డులో పలు ప్రాంతాల్లో వెలుతురు సమస్యలు ఉన్నట్లు గుర్తించి, సంబంధిత సిబ్బందితో వెంటనే మరమ్మతులు చేయించి వీధి దీపాలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హబీబునిస్సా అయ్యూబ్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వార్డులో నెలకొనే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు 8వ వార్డు సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డె అంజి, మహబూబ్, కాశిఫ్, ముజామ్మిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయం..అనుబంధం

తమ్ముని రాఖీ కట్టిన అక్కలు

ఘనంగా మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**దోమ ఆగస్టు 28 ( ప్రజాజ్యోతి ) :** భారతీయ సంస్కృతి,సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం నాడు మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో,కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు.దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు,బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్..

సోదరునికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్



రక్షాబంధన్ పండుగ సందర్భంగా పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ తన సోదరునికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆమె నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ తన సోదరుని చేతికి రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కూడా పాల్గొని రక్షాబంధన్ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రతి సోదరుడు తన సోదరిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పరిగి ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మార్పీఎస్‌ను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలి

ప్రతి మారుమూల గ్రామానికి ఎమ్మార్పీఎస్ జెండా మోస్తున్న కో ఇన్చార్జి యేసు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 28 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కో-ఇన్‌చార్జి యేసు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో నిర్వహించబోయే కమిటీల ఏర్పాటు,సంస్థాగత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యేసు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్‌ను అన్ని గ్రామాల్లో,మండలాల్లో,జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, కార్యకర్తలను సమన్వయం చేస్తూ సంఘాన్ని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అలాగే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఉపాధ్యక్షులు పెంటల చెన్నయ్య, కొత్తపల్లి గ్రామ మాజీ అధ్యక్షులు పెంటల నర్సింలు జోగు కృష్ణయ్య,మాజీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జోగు శ్రీనయ్య,జోగు యాదయ్య,పెంటల రామచందర్,జోగు సతీష్,పెంటల కుమార్,లక్ష్మయ్య,జోగు చందు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**హైదరాబాద్** మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మంత్రి పొన్నం ప్రభాకర్ కి, వారి కుటుంబ సభ్యులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి సీతక్క రాఖీ కట్టి మంత్రి పొన్నం ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా కమిషన్ చైర్మన్, మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మేకలు, గొర్రెల అభివృద్ధి సహకార చైర్మన్ సరిత తిరుపతయ్య యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, ఆప్యాయతలు మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

## సెప్టోలెసెంట్ అంటే ఎవరు?

**డాక్టర్. డి.సి.తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్**

**కరీంనగర్ :** డాక్టర్. డి.సి.తిరుపతిరావు మాట్లాడుతూ సెప్టోలెసెంట్ అంటే 70 సంవత్సరాలు దాటిన పురుషుడు లేదా మహిళ, కానీ సంప్రదాయ పద్ధతిలో వృద్ధాప్యాన్ని అంగీకరించకుండా, జీవితం పట్ల ఉత్సాహంతో, ప్రత్యేకమైన జీవనశైలిని ఎంచుకునే వ్యక్తి. వారి లక్షణాలు ఇవి: వారు ఎప్పుడూ చురుకుగా ఉంటారు. ఉద్యోగం చేయవచ్చు, చదువుకోవచ్చు, లేదా తమను ఆలోచింపజేసే, ఉపయోగకరంగా అనిపించే ఏదైనా కొత్త కార్యక్రమాన్ని సృష్టించుకోవచ్చు. వారికి కనీసం ముగ్గురు మంచి స్నేహితులు ఉంటారు. వారితో కాఫీ, నీరు లేదా వైన్ తాగుతూ తరచూ కలుసుకుంటారు. వారు విలాసాలకు దూరంగా ప్రయాణిస్తూ కొత్త ప్రదేశాలు, సంస్కృతులను అనుభవిస్తారు. అయితే జీవితంలోని మంచి విషయాలను ఆస్వాదించడం మాత్రం మానరు. జీవిత భాగస్వామి, పిల్లలు, మనవలు-మనవరాళ్లు మరియు బంధువులతో ప్రేమ, గౌరవం, పరస్పర సహకారంతో కూడిన సంబంధాలను కొనసాగిస్తారు. వారు ఆశావాదులు, ఉత్సాహవంతులు. ఎప్పుడూ ఒక కొత్త ప్రాజెక్ట్ లేదా లక్ష్యాన్ని మనసులో ఉంచుకొని జీవితంలో నిలిచిపోకుండా ముందుకు సాగుతారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు. అనారోగ్యాలను జీవితంలో భాగంగా స్వీకరిస్తారు. రోజుకు కనీసం 20 నిమిషాలు నడుస్తారు మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటారు. చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని వెతుక్కుంటారు. అది పుట్టినరోజు కావచ్చు, ఒక వేడుక కావచ్చు, ఇష్టమైన సీరీస్ కావచ్చు లేదా కొత్త రోజు కావచ్చు. ప్రతి రోజుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుతారు. రోజంతా తమకు లభించే మంచి విషయాల పట్ల కృతజ్ఞతతో ఉంటారు. ఇతరులకు మేలు చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రతిరోజూ చిరునవ్వుతో ఉంటారు. ఎందుకంటే ఇతరులు గమనించని, మెచ్చుకోని ఎన్నో అందమైన విషయాలను వారు ఆస్వాదిస్తారు. తమ వద్ద లేని వాటి గురించి బాధపడకుండా, ఉన్న వాటితో సంతోషంగా జీవిస్తారు. అందుకే వారు తమను తాము కోటీశ్వరుల్లా భావిస్తారు. నేను మిమ్మల్ని కూడా ఒక సెప్టోలెసెంట్‌గా మారమని ఆహ్వానిస్తున్నాను. ఈ రోజుల్లో వృద్ధాప్యాన్ని ఆపడం అసాధ్యం. కానీ వృద్ధాప్యాన్ని హుందాగా, గౌరవప్రదంగా స్వీకరించడం మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంది అని డాక్టర్. డి.సి.తిరుపతిరావు ఎండి సీనియర్ వైద్యులు: చైతన్య హాస్పిటల్ కరీంనగర్ అన్నారు

## రాఖీ కట్టిన కార్మిక మహిళలు.. కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్ రెడ్డి

**గోదావరిఖని :** రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డి గారికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు. హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని, రానున్న రోజుల్లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మహిళలు, కార్మికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దిగువ యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జహీద్ పాషా, బక్కి కిషన్, కృష్ణస్వామి, చొప్పరి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, మేకల రామస్వామి, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం, రౌతు గణేష్, రిషి, మామిడాల రాము, బోడకుంట వెంకటలక్ష్మి, కడార్ల శ్రీధర్, బండి రాజు, దిడ్డి కుమార్, కొండ సురేష్, నిజం, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన పరుగుల రాణి.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న నల్లవెల్లి ఆనంది బంగారు పతకం సాధించారు. హనుమకొండ జేఎన్ఎం స్టేడియంలో 12 తెలంగాణ స్టేట్ మీట్ సౌత్ జోన్ అథెనెటిక్ ఛాంపియన్షిప్ 18 ఇయర్స్ విభాగంలో 400 మరియు 200 మీటర్స్ రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించి సెప్టెంబర్ నెల పాండిచేరిలో జరిగే సౌత్ జోన్ నేషనల్ మీట్ కు నల్లవెల్లి ఆనంది ఎంపికైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి కోచ్ సుబ్బారావుఆనందిని అభినందించినారు. ఏఎంసీ చైర్మన్ వైనాల రాజులైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యుడు లయన్ జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనుబంధాల బంధం... రాఖీ ఘనంగా రాఖీ వేడుకలు.

**కమాన్ పూర్ :** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ కమాన్ పూర్ మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం జూలపల్లి పేరా పల్లి రొంపి కుంట నాగారం పెంచికలపేట సిద్దిపల్లె తదితర గ్రామాల్లో రాఖీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చి ఆయా గ్రామాల్లోని తమ సోదరులకు రాఖీలు కట్టారు. దీంతో సోదరులు తమ చెల్లెలకు అక్కలకు దక్షిణ సమర్పించారు. దీంతోపాటు గ్రామాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది. అలాగే తమ తమ బంధువుల సోదరుల గ్రామానికి వెళ్లేందుకు బస్సులు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడి ఓ ప్రియాంక, ఎంపీ ఓ సౌమ్య, గిదవార్ స్రవంతి, సర్పంచులు పల్లె మాధవి నారాయణ, బంగారు కళ్యాణి మహేష్, పోల్ దాసరి వనిత సాయికుమార్, తదితరులు తమ సోదరులకు రాఖీలు కట్టారు.

## రోప్ స్కిప్పింగ్‌లో పారమిత విద్యార్థుల సత్తా

**కరీంనగర్ :** హైదరాబాద్ అల్మాస్‌గూడలో ఈ నెల 23న తెలంగాణ రోప్ స్కిప్పింగ్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్‌లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-10 విభాగంలో 3వ తరగతి విద్యార్థి సి.హెచ్. ఈశ్వర సాయి, అండర్-8 విభాగంలో 2వ తరగతి విద్యార్థి డి. నిఖిల్ బంగారు పతకాలు సాధించగా, అదే విభాగంలో ఎం. శ్రేయాన్స్ కాంస్య పతకం సాధించాడు. విజేతలను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీతో పాటు పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కొమిరిశెట్టి సాయిబాబా కు రాఖీ కట్టిన బొబ్బ నవతారెడ్డి

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా రాఖీ వేడుకలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఖాజాగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ఎంతో ప్రత్యేకమైనదని,అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు.

## మల్లారెడ్డి నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు





**బోయిన్ పల్లి, ఆగస్టు 28.(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లారెడ్డి సోదర, సోదరీమణులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆయన నివాసం సందడిగా మారింది. ఈ సందర్భంగా సోదరీమణులు మల్లారెడ్డికి రాఖీలు కట్టి సోదరుడి క్షేమం, ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు. ప్రతి ఏడాది రాఖీ పండుగ సందర్భంగా అన్నకు రాఖీ కట్టడం ఎంతో ఆనందంగా ఉంటుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. రాఖీ పండుగ తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైనదని మల్లారెడ్డి అన్నారు. రాఖీ కేవలం చేతికి కట్టే దారం మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే ప్రేమ, నమ్మకం, రక్షణ, బాధ్యతలకు ప్రతీక అని పేర్కొన్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే పండుగగా రాఖీ పౌర్ణమికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ పవిత్రమైన రోజున రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ రాఖీ వేడుకల్లో పాల్గొనడంతో మల్లారెడ్డి నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

## నిరుపేద యువతి పెళ్లికి మానవత్వం చాటుకున్న ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన లక్నమోని పూజ వివాహానికి ఉప్పల వెంకటేష్ అండగా నిలిచారు. సెప్టెంబర్ 4న జరగనున్న వివాహానికి తలకొండపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ మంటపాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు,వివాహానికి హాజరయ్యే బంధువులకు తన ట్రస్ట్ ఆధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేస్తామని శుక్రవారం హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పూజా తన చెల్లెలు,తమ్ముడితో కలిసి ఉప్పల వెంకటేష్‌ని కలిసి పెళ్లి పత్రిక అందించారు. గత 12 ఏళ్లుగా విద్యాభ్యాసానికి సహకరిస్తున్న మాకం శ్రీనివాస్‌తో కలిసి రాఖీ కట్టి, శాలువాతో సత్కరించారు. పూజ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంకటేష్ ఈ సహాయం ప్రకటించగా,పలువురు ఆయన సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం,ఏఎంసీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ నాయక్,చంద్రకుమార్,వార్డు సభ్యుడు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## తారానగర్ తుల్జా భవాని అమ్మవారికి ఐదు రకముల పండ్లతో అలంకరణ

ఆలయ అర్చకులు మడుగుల ప్రణీత్ కుమార్

రాఖి పౌర్ణమి సందర్భంగా భక్తులందరికీ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు



**రంగారెడ్డి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తారా నగర్ లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని తుల్జా భవాని అమ్మవారికి ఐదు రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు రాఖీ కట్టి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా దేవి ఖడ్గమాల కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతి శుక్రవారం మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించబడును అని ఆలయం అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ కింద ఇందిరమ్మ ఇండ్ల స్థలం కేటాయించిన భూమిని ప్లాట్లుగా మార్చుకున్న వైనం





**మోమిన్ పేట్. ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)** ఎస్సీ కార్పొరేషన్ కింద ఇందిరమ్మ ఇండ్ల స్థలం కేటాయించిన భూమిని ప్లాట్లుగా మార్చుకున్న ప్రైవేట్ వ్యక్తులు పట్టా చేసుకున్నారని దానిని రద్దు చేసి ప్రభుత్వం తీసుకొని అర్హులైన ప్రజలకు తిరిగి ఇవ్వాలని మోమిన్ పేట్ తాసిల్దార్ మునిరుద్దీన్ కు లబ్ధిదారులు బుద్ధ విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు గురువారం మండల పరిధిలోని ఎంక తల గ్రామం సర్వేనెంబర్ 294 లోని 2 ఎకరాల 9 గుంటలు వి కర్ సెక్షన్ కాలనీ భూమి ప్రైవేట్ వ్యక్తుల పేరట పొరపాటున జరిగిన 59 గుంటల పట్టాను రద్దుచేసి రికార్డులను పునరుద్ధరించాలని తెలిపారు ఈ భూమిని1983.84 సంవత్సరంలో బలహీన వర్గాల వికర్ సెక్షన్ కాలనీ ఇండ్ల స్థలాల కొరకు కేటాయించిందన్నారు ప్రైవేట్ వ్యక్తులపై పడ్డ పట్టా భూమిని తక్షణమే రద్దు చేసి ఆ భూమిని తిరిగి రెవెన్యూ రికార్డులు వికార్ సెక్షన్ కాలనీ ప్రభుత్వ భూమిగా పునరుద్ధరించి గ్రామంలోని అర్హులైన ప్రజలకు తిరిగి ఇవ్వాలని వా ర్ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుద్ధ విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు నాయకులుతదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అల్లాపూర్ సర్పంచ్ యువ నాయకుడు జంగం వీరయ్య జన్మదిన వేడుకలు

సర్పంచ్ జంగం వీరయ్య జన్మదిన వేడుకలకు తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వివిధ గ్రామ సర్పంచులు

శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి





**బషీరాబాద్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం అల్లాపూర్( బి) గ్రామ సర్పంచ్, యువ నాయకుడు జంగం వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ జంగం వీరయ్య జన్మదిన వేడుకలను తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వివిధ గ్రామ సర్పంచులు, వివిధ పార్టీ నాయకులు బంధుమిత్రులు స్నేహితులు, పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.,ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జంగం వీరయ్యను విట్టల్ రెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దీపా నర్సింలు, వెంకటరెడ్డి, రాజు, మునీందర్ రెడ్డి, నాగేంద్రయ్య, బషీరాబాద్ మండల సర్పంచులు కృష్ణ, జైపాల్ రెడ్డి, రంగారెడ్డి, నవీన్ రెడ్డి, నరేష్, శ్రీను చౌహాన్, శీను, రామ్ శెట్టి, నరేందర్ రెడ్డి, ప్రభాకర్, శివ, మాజీ ఎంపీటీసీ నరేష్, పలువురు పార్టీ సీనియర్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా బీజేపీ నాయకులకు రాఖీ కట్టిన

బోయిని అనుషా మహేశ్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 28 (ప్రజాజ్యోతి):** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనుషా మహేశ్ యాదవ్ శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కి, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయత,అనుబంధం, పరస్పర రక్షణకు ప్రతీక అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉండటం,ప్రజా సేవలో పరస్పరం సహకరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బీజేపీ నాయకులు,కార్యకర్తలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ,అందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవల్ యాదవ్, ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సీతారామరాజు,హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్, మదినగూడ డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్,శ్రీనివాస్ యాదవ్,శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.